


quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక

QUICK TODAY Tv తెలుగు 8125972476

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 229 | సోమవారం | 25-05- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 229 | Monday | 25-05- 2026 | Price: ₹3/- | Pages: 8 |

# ధాన్యం కొనుగోలు వేగం పెంచాలి

## ఇప్పటికే 58.7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు




### 8,749 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసాం

### మరో వారం రోజుల్లో మిగిలిన ధాన్యం కొనుగోలు పూర్తి

### తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

### తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం

### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, మే24 (క్విక్ టుడే న్యూస్):** రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు వేగం పెంచాలని అన్ని జిల్లా కలెక్టర్లు, ఇన్‌ఛార్జి మంత్రులు, శాసన సభ్యులకు పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ సూచించారు. హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని పౌర సరఫరాల భవనంలో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొన్నారు. జిల్లాల నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ సహా కలెక్టర్ల్ స్థానికంగా కొనుగోలు చేసిన వివరాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సీఎస్ కృష్ణారావు సైతం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని దేశ చరిత్రలో ఎక్కువ ధాన్యం మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అయిందని రాష్ట్ర ప్రభుత్వం వాటిని కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. రైతలకు మేలు చేస్తున్న ప్రభుత్వం విధానాలను అందరం కలిసి అవగహన కల్పించాలని చెప్పారు. ప్రతిపక్షం చేసే నిరాధార ఆరోపణలను ఖండించాలని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఇప్పటికే 58.7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొని 8,749 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసామని వెల్లడించారు. మిగిలిన వాటిని వారంలోనే కొనుగోలు చేసేలా ప్రణాళికలు రచించామని తెలిపారు. కేంద్రం ప్రభుత్వం మొత్తం ధాన్యం కొనుగోలు చేసి ఉంటే ఈ సమస్యలు వచ్చేవి కాదని చెప్పారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ రైతు అనుకూల విధానల వలన పంట ఉత్పత్తి పెరిగిందని వెల్లడించారు. రాష్ట్రంలో 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 51 లక్షల టన్నుల ధాన్యం కొని రైతులకు చెల్లింపులు చేశామన్నారు. ఈ ఒక్క ఏడాదిలోనే వరి రైతులకు రూ.45 వేల కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. వ్యవసాయ ఉత్పత్తులను ఇంత భారీగా కొన్న రాష్ట్రం మరొకటి లేదని పేర్కొన్నారు. ఇన్ని వేల కోట్లతో వరి ధాన్యం కొనుగోలు ఎక్కడా ఎప్పుడూ జరగలేదని వెల్లడించారు. ఖరీఫ్, రబీ పంటలకు కలిపి రూ.42 వేల కోట్ల నుంచి రూ.45 వేల కోట్లు చెల్లిస్తున్నామన్నారు. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. లారీల కొరత ఉందని అధికారులు చెప్తున్నారని దీనికోసం ఇసుక, సిమెంట్ రవాణా లారీలను వాడుకోవాలని అధికారులను సూచించామన్నారు.